నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 31 మే 2023

విత్తన దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు దాడులు



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి నర్మదా విజిలెన్స్ అధికారులతో సహా ఓం సాయిరాం ట్రేడర్స్ అను విత్తన పురుగుమందుల దుకాణం నందు నిషేధిత కలుపు మందు నిలువలను ఆదేవిధంగా ధ్రువీకరణ పత్రాలు లేని పురుగుమందుల నిలువలను గుర్తించి అమ్మకాల లను నిలిపివేయవలసిందిగా ,తగిన ధ్రువీకరణ పత్రాలు జతపరచు నాకు ఆదేశాలు ఇచ్చి ఆ నిల్వలను అమ్మకాలు నిలిపివేయడం జరిగింది. ఆ నిల్వ యొక్క విలువ 35,53,371 గా నిర్ధారించారు. నాగర్ కర్నూల్ వ్యవసాయ సహాయ సంచారకులు ఎల్ రమేష్ బాబు మాట్లాడుతూ విత్తన వ్యాపారులందరూ తగిన ధృవీకరణ పత్రాలు జత పరుచుకొని అమ్మకాలు చేయవలసిందిగా తెలియజేశారు లేనియెడల శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నేడు దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని ఎంపీడీవో రూపేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలు..

ఓ మైలురాయి

- వ్యవసాయం విద్య వైద్యంలో మార్పులు
- ఆర్థిక అసమానతలపై దృష్టి సారించని పలుకులు
- సంక్షేమ పథకాల తోనే సరి
- శాశ్వత ఉపాధి అవకాశాలు కరువు
- దశాబ్ది ఉత్సవాల పట్ల ప్రతిపక్షాలు పెదవి విరుపు
- దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కథనం

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ఏర్పడి జూన్ రెండు నాటికి 10 సంవత్సరాలు అవుతుంది. తెలంగాణ ప్రాంతం ఉమ్మడి రాష్ట్రంలో వెనకబడి ఉందని ప్రత్యేక రాష్ట్రం కోసం ఆందోళనలు మొదలుపెట్టారు. విద్య ఉపాధి సాగునీరు రావాలంటే రాష్ట్రం రావాల్సిందేనని పట్టుబట్టారు. రాష్ట్ర వచ్చిన తర్వాత కాస్త అభివృద్ధి జరిగినా మాట వాస్తవమే. అయితే ఆర్థిక అసమానతలు శాశ్వత బతుకుతెరువు పాలకులు చూపించలేకపోయారు. విద్యారంగంలో నేను మార్పులు తెస్తామన్నారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పారు. సాంకేతిక విద్యకు లక్షల్లో ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. ఏది అమలు కావడం లేదు. మండలాన్నికో కస్తూర్బా పాఠశాల గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. ముఖ్యంగా కళాశాలలు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. జిల్లాకు ఒక మెడికల్ నర్సింగ్ కళాశాల ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. అయితే ఉన్నత విద్య మెడిసిన్ లాంటి చదువులు చదవడానికి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచే ప్రయత్నం మాత్రం చేయడం లేదు.

సాగునీరు కల్పించడం ద్వారా వ్యవసాయంలో నూతన ఉత్తేజం వచ్చిందని పాలకులు చెబుతున్నారు. సాగునీరు ఇచ్చినంత మాత్రాన వ్యవసాయంలో మార్పులు రావు. ఎరువులు క్రిమిసంహారక మందులు డీజిల్ యంత్రాల ధరలు మూడింతలు పెంచి గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతు ఎలా నష్టాల నుండి కోలుకుంటాడు. 2018లో ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి. ఇప్పటివరకు కేవలం కేవలం 25 వేలు మాత్రమే మాఫీ చేశారు. మిగతావి ఎప్పుడు మాఫీ చేస్తారో తెలియదు. సబ్సిడీలు ఇవ్వకుండా మూడు రెట్ల ధరలు పెంచి ఎకరాకు 5000 రూపాయలు రైతుబంధు ఇచ్చినా రైతుకు ఏమాత్రం ప్రయోజనం ఉండదు. ఇక రైతు చనిపోయిన తర్వాత వచ్చే రైతు బీమా కొంత ఊరట కలిగించిన అదే శాశ్వత పరిష్కారం కాదు. సాగు చేసే వరి చేతిలో భూములు లేకపోవడం భూములను కార్పొరేట్ శక్తుల్లో ఉండిపోవడం వల్ల చిన్న కమతాలను సాగు చేసుకునే రైతులకు ఉపాధి లేకుండా పోయింది.

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం ఏర్పడక ముందు ఇచ్చిన హామీలను విస్మరించందని ప్రతిపక్షాలు విరుచుకు పడుతున్నాయి. దశాబ్ది ఉత్సవాల సంగతేమో కానీ రైతులకు గిట్టుబాటు ధర ధాన్యం కొనుగోలు విషయంలో అరాచకాలను ఎందుకు పరిష్కారం చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ధర్నాలు లేని రాష్ట్రాన్ని తెస్తానన్న ముఖ్య మంత్రి కేసీఆర్ నిత్యం ఆందోళనలతో రాష్ట్రం అటుకు తుందని ప్రతిపక్షాలు ఘాటుగా విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు అభివృద్ధి మరోవైపు ప్రతిపక్షాల విమర్శల తో దశబ్ది ఉత్సవాల పట్ల తీవ్ర ప్రభావం పడనుందని వారు పార్టీలు ప్రజాసంఘాలు విశ్లేషిస్తున్నాయి





ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాకు మెడికల్ కళాశాల మండలానికో గురుకుల పాఠశాల రైతుబంధు ద్వారా పంట సాయాన్ని అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దేశంలోనే సంక్షేమ పథకాలను అమలు చేసి ఓ మైలురాయిగా అభివృద్ధి చేశామని చెప్తున్నా ప్రతిపక్షాలు మాత్రం ఇచ్చిన హామీలు రాష్ట్ర ఏర్పడిన లక్ష్యం తీరలేదని విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి.

మోసిన్‌ఖాన్ కుమార్తె వివాహ వేడుకల్లో మంత్రి, ఎమ్మెల్యే



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మోసిన్ ఖాన్ కుమార్తె వివాహం స్థానిక జేజేఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, మాజీ మంత్రి డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రెహమాన్, టిపిసిసి ఉపాధ్యక్షులు ఉబేదుల్లా కొత్వాల్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హాది, యువత విభాగం అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్ తో పాటు ఇతర నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో 2003 పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా విద్యార్థులు హాజరయ్యారు 2003 బ్యాచ్ కు సంబంధించిన నర్మదా చనిపోయింది దీంతో పూర్వ విద్యార్థులంతా కలిసి మాతో పాటు చదువుకున్న విద్యార్థిని చనిపోవడంతో నర్మద కూతురు వైష్ణవి చదువుకు ఆటంకం ఏర్పడింది. దీంతో తోటి స్నేహితురాలు కూతురు కష్టాల్లో ఉందని తెలిపారు. తామంతా కలిసి ఆమె పై చదువుల కోసం 50 వేల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పేర్కొన్నారు అంతేకాదు భవిష్యత్తులో ఆమె చదువు కోసం ఏ అవసరమున్న మేమంతా అండగా ఉంటామని భరోసానిచ్చారు తోటి స్నేహితురాలు కూతురుకు అండగా ఉండడం తో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో అండగా ఉండటం అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, మమత, శారద, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాసులు కేశవులు యాదయ్య ,రవీందర్ ,బురాన్ ,బాలయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్డాకుల పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ కె నరసింహ అడ్డాకుల పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు, స్టేషన్ రికార్డ్స్ లను తనిఖీలు చేసి పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మరియు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ , అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు మరింత పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఈ పెట్టీ కేసుల నమోదు శాతాన్ని పెంచాలన్నారు. తరచూ ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారి పై సస్పెక్ట్, రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలన్నారు. స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఇసుక, %ాణా% రైస్, నకిలీ సీడ్స్, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలన్నారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ మరియు పరదర్శక ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహేష్, ప్రమణ రెడ్డి, భూత్పూర్ సీఐ రజిత రెడ్డి, అడ్డకల్ ఎస్సై మాధవ రెడ్డి, రాఘవేందర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వికలాంగుల పదం ప్రశ్నను తీసివేయడం అన్యాయం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే కోసం తయారుచేసిన ప్రశ్నపత్రంలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి అవసరమైన ప్రశ్నను తీసివేయడం సరైనది కాదని, వెంటనే ప్రశ్నాపత్రంలో వికలాంగుల పదాన్ని చేర్చాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ జిల్లా అధ్యక్షులు మధుబాబు డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.2023 జూన్ నుంచి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 6 చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. గతంలో చేసిన సర్వేలకు భిన్నంగా ఈసారి వికలాంగుల వివరాలను నమోదు చేయడానికి ప్రశ్నాపత్రంలో చోటు కల్పించకపోవడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. సబ్కా సాత్, సబ్కా వికాస్ అంటూనే వికలాంగులను ఎందుకు విస్మరిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మా సర్వేయర్లు వైద్యులు కాదు మరియు వారు మెడికల్ సర్టిఫికేట్లను తనిఖీ చేయలేరని చెప్పడం వారి అసమర్థతకు నిదర్శనం. టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 'తప్పని డేటా ఇవ్వడం' బదులుగా ప్రశ్నను తొలగించమని కోరడం సరి కాదన్నారు. వికలాంగుల వివరాలు నమోదు కోసం సర్వే చేసే వారికి తగిన శిక్షణ ఇవ్వాలి కోరారు . పైస్థాయిలో ఉన్న వ్యక్తులు తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలి. పై స్థాయి అధికారుల నిర్లక్ష్యం వికలాంగుల పాలిట శాపంగా మారుతోంది. ప్రభుత్వం వికలాంగుల సమాచారం సేకరించడానికి నిరాకరిస్తుంది. "ఇంక్లూజివ్" అనే పదం ఆచరణలో ఎందుకు అమలు చేయడం లేదు. వివిధ కారణాల వల్ల 2021 జనాభా లెక్కల నమోదు ఆలస్యం అయిన నేపథ్యంలో 2011లోనమోదు చేసిన జనాభా లెక్కల పై ఆధారపడుతే వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జనాభా లెక్కల ప్రకారం 2011 వికలాంగుల జనాభా 2.21శాతంగా గుర్తించబడిందన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో ..అభిమన్యు రెడ్డి



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో పోలేపల్లి యాదయ్య చిన్న కుమారుడు విజయ్ కుమార్ యొక్క కుమారుడు పుట్టినరోజు వేడుకల్లో జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చించోడ్ అభిమన్యురెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువ నాయకులు ప్రజాప్రతినిధులు ఉప సర్పంచ్ శంకర్ నాయక్, పుల్లారెడ్డి, బంగారి వెంకటేష్, లస్కర్ నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ వేశారు.. సీసీ రోడ్డు మరిచారు

- ఇబ్బందుల్లో ఉడిత్యాల గ్రామస్తులు

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండలం పెద్దయి పల్లి జాతీయ రహదారి నుండి వీరన్న పల్లి వరకు 11 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో డబల్ రోడ్డు పనులను గత సంవత్సరం జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. జడ్చర్ల కు చెందిన అమ్మ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ స్వామి నిర్లక్ష్యంతో తూత్ పాలిష్ గా బీటీ రోడ్డు వేశారు. ముద్దాయి చెరువు వద్ద కాజ్వే వంతెన పనులను ప్రారంభించకపోవడంతో బాలానగర్ గురుకుల పాఠశాల వద్ద గల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల వద్ద ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సీసీ రోడ్డు వేయకపోవడంతో ప్రజలు వాహనదారులు మూలమలుపు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఉడిత్యాల గ్రామస్తులు తెలిపారు.వర్షాకాలం రాకముందే కాంట్రాక్టర్ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరారు.

గుడికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విరాళం అందజేత

నవతెలంగాణ- బాలానగర్.

మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలో గల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన గజస్తంభం వచ్చేనెల 6వ తేదీ నుండి రాజాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో కొనసాగనున్న ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేయడంతో... ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలకు తన వంతుగా ఐదు లక్షల రూపాయల విరాళం అందజేశారు. జూన్ 6వ తేదీ నుండి విగ్రహ ప్రతిష్టాపన గజస్తభం ఏర్పాటు ఉన్నందున వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి తెలిపారు. ప్రజలు అభిమానులు తమ తమ వంతు సహాయంగా 5000 నుండి 5 లక్షల వరకు విరాళాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ ఏ నరసింహులు నరహరి తో పాటు పలువురు. ఉన్నారు.

చిన్నరేవల్లి రోడ్డు మరమత్తులు చేపట్టాలి

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రం జాతీయ రహదారి నుండి, చిన్న రేవల్లి గ్రామం వరకు వెళ్లే రోడ్డు మీద మంగళవారం బైటాయించి యువ నాయకుడు కొండకళ్ళ విష్ణువర్ధన్ అధ్వర్యంలో రాస్తారోక్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ రోడ్డు దారి నుండి విరువైపులా గ్రామాల ప్రజలు ప్రతి నిత్యం అవసరాల నిమిత్తం ప్రయాణం కొనసాగిస్తారు, ముఖ్యంగా విద్యార్థులు పై చదువుల కొరకై షాద్ నగర్, జడ్చెర్ల కు వెళ్లి ప్రయాణించాలంటే అనేక ఇబ్బందికి గురైతున్నారు. ఈ ఇట్టి సమస్య కు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మ రెడ్డి గతంలో స్పందించి రోడ్డు ఏపిస్తానని హామీ ఇచ్చి మంజూరు చేయడం జరిగింది. కానీ సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు మరమ్మతులు కొనసాగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కాబట్టి అధికారులు వెంటనే పనులు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక మండల తహసీల్దార్ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేశారు.గౌతపూర్ గోడ జానంపేట పెద్దరేవెల్లి ,మొదంపల్లి తిరుమలగిరి పలు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పలువురు యువకులు ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఎమ్మార్వో గారికి వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామాల యువకులు కొండకళ్ళ విష్ణువర్ధన్ కొల్లూరు శంకర్, శ్రీకాంత్, శ్రీను నాయక్, శివ కృష్ణ, సంతోష్ కుమార్ పాండు తరునుజి షేవ్య నాయక్ మధు తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం జిల్లా అధికారులకు పంపిస్తా: తహసిల్దార్

మీరు ఇచ్చిన వినతి పత్రం జిల్లా అధికారులకు పంపిస్తానని యువకులకు హామీ ఇచ్చారు.



ప్రజల వద్దకే వైద్యం టిఆర్ఎస్ లక్ష్యం : మంత్రి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజల వద్దకి నాణ్యమైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే టిఆర్ఎస్ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్న పేటలో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానను ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న ఒక డాక్టర్ పోస్టుకు అదనంగా మరో పోస్టును కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఏ పేదవాడు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బస్తీ దావకానాలను అందిబాట్లోకి తెచ్చామని వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వేగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, జి.జి.ఎస్ అడ్వైజరీ బోర్డు సభ్యులు సత్యం యాదవ్, లక్ష్మి, మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, జిల్లా వైద్యాధికారి డా కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, డా. భాస్కర్, తదితరులున్నారు.

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు ఉద్యోగులు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

కుటుంబ సంక్షేమ శాఖ, వైద్య విధాన పరిషత్ లో రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న 1336 మందిని క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని కోరబోని భూషణ్ తెలిపారు. బుధవారం స్థానిక ఉద్యోగులు కోరమోని భూషణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.


బీజేపీ విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలి

- పోరాటాలతోనే కార్మిక ఉద్యోగ హక్కులను కాపాడుకోగలం సీఐటీయూ
- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే.గోపాల్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర బిజెపి విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలని , సమస్యలపై నిరంతరం పోరాటాల ద్వారానే కార్మిక ఉద్యోగ హక్కులను కాపాడుకోగలమని సిఐటియు రాష్ట్ర నాయకులు కే గోపాల్ అన్నారు. మంగళవారం సీఐటీయూ 53వ ఆవిర్భావ వేడుకలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రారంభించారు. మున్సిపల్ ఆఫీస్ ముందు సిడబ్ల్యుసి గోదాం ముందు సీఐటీయూ జెండా ఆవిష్కరణలలో వందలాది మంది కార్మికులతో జరిగాయి. మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన జెండా ను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు యాదమ్మ ఆవిష్కరించారు. సిడబ్ల్యుసి గోదాం దగ్గర జెండాను హమాలీ యూనియన్ సీనియర్ నాయకులు కేశన్న ఎగురవేశారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ కార్మిక ఉద్యోగ హక్కులను సిఐటియూ ద్వారానే కాపాడుకోగలమని కేంద్ర బీజేపీ విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలని కార్పొరేట్ శక్తులకు యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారన్నారు.8 గంటల పనినీ 12 గంటలకు పెంచిందని, బీజేపీ పెట్టుబడిదారుల తరుపున కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసి ,కార్మిక హక్కులను కాలరాస్తుందని .ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో కార్మికుల ప్రతిఘటన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ 1970 మే 30న బెంగాల్ రాష్ట్రం కోల్కతాలో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపిని రాబోయే ఎన్నికల్లో బొంద పెట్టాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు మాట్లాడుతూ మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులు ఉదయం 5 గంటల నుంచి గ్రామాలను పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఎన్నో రకాల పనులను చేస్తున్నారని మేడే రోజు వెయ్యి రూపాయలు పెంచి కార్మికులను ప్రభుత్వం మోసం చేసిందని, కనీస వేతనాలు అమలు చేయకపోతే రాబోయే కాలంలో ఉధృత పోరాటాలు చేపడుతామని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. సిడబ్ల్యుసి హమాలిస్ యూనియన్ అధ్యక్షులు కేశన్న మాట్లాడుతూ హమాలీలకు సమగ్ర చట్టం చేయాలని సిడబ్ల్యుసి ,ఎఫ్‌సిఐ ,ఎస్ డబ్ల్యూ సి తదితర ప్రభుత్వ గోదాములను ప్రైవేటీకరణ చేసినచో పెద్ద ఎత్తున హమాలీలు పోరాటాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు టౌన్ నాయకులు రాజ్ కుమార్ ,కుమ్మరి కృష్ణయ్య ,కొండప్ప, సీఎం ఆంజనేయులు జిల్లర్స్ శీను ,భగవంతు, మునిసిపల్ నాయకులు బాలరాజు, విశ్వనాథం చంద్రశేఖర్ ,చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు



ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసు బాధితులకు సహాయం అందించాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో అత్యాచారం, హత్యలు, దాడులు , కులదురహంకారాలకు గురైన బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం తెలంగాణ చౌరస్తాలో ఈ ధర్నా నుద్దేశించి కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదైన బాధిత కుటుంబాలకుగత మూడేళ్లుగా డబ్బులు ఇవ్వడం లేదని , జిల్లాలో 46 కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. 2021- 22 ఆర్థిక సంవత్సరంలో జరిగిన హత్య కేసుల్లో 10 హత్య కేసులలో సగం మంది బాధితులకు ఆర్థిక సాయం అందలేదన్నారు. దళితుని హత్య కేసులో మెడికల్ రిపోర్టు, ఎఫ్ఐఆర్ ఇస్తే 50శాతం పరిహారాన్ని 45 రోజుల్లో ఇవ్వాలి. కానీ సంవత్సరాలు గడుస్తున్న పది కేసులలో 25 శాతం మందికి ఇంకా డబ్బులు ఇవ్వలేదన్నారు. చట్ట ప్రకారం కూడా డబ్బులు ఇవ్వకుండా బాధితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దాడులు, హత్యలు , అత్యాచారాలకు గురైన బాధితులకు ఆర్థిక సాయం చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.దళితుల ఉద్ధరణ గురించి మాట్లాడే ప్రభుత్వాలు పాలకులు వారిపై దాడులు హత్యలు వంటివి జరిగినప్పుడు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడంలో విఫలమయ్యారని అన్నారు . జిల్లాలో 45 కేసులకు పెండింగ్లో ఉన్న డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల మాణిక్యం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఆది విష్ణువర్ధన్, టంకర రాములు, నాయకులు హనుమంతు , పెంటయ్య , శ్రీను , సాయిబాబు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయే సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నాన్చుడు ధోరణి మానుకోవాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఉద్యోగ ఉపాధ్యాయే సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నాన్చుడు ధోరణి మానుకోవాలని జాతీయ మాదిగ ఉద్యోగుల ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టీ ఎన్‌జీవోఎస్ భవనమునందు , మాదిగ ఉద్యోగుల సమాఖ్య, వనపర్తి జిల్లా, ముఖ్య నాయకుల సమావేశము బొల్లి వెంకటయ్య అధ్యక్షమున నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి, 10 సంవత్సరాలు అవుతున్న, నేటికీ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో నాన్చివేత ధోరణి అవలంబిస్తుందన్నారు.

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ఇచ్చి విద్యారంగంలో వేలాదిగా ఖాళీలు ఉన్న గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాదికారుల స్థానాలను , అదేవిధంగా జె ఎల్ పోస్టులను, ప్రమోషన్ల ద్వారా నింపాలని ఆయన డిమాండు చేశారు. ఉద్యోగులకు ఇవ్వవలసిన, మూడు డి ఎ. లను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేమాదిరిగా పిఆర్‌సి ఏరియల్స్ జడ్ పిజిపిఎఫ్ పార్టీ, ఫైనల్స్ ను, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల టీఎస్ జిఎల్ఐ లను తక్షణమే ఆమోదం చెసి విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

వికలాంగుల సబ్సిడీ రుణాల కు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : వికలాంగులు, స్వయం ఉపాధి నెలకొల్పుటకై సబ్సిడీ రుణములు పొందుట కొరకై ఆన్లైన్ దరఖాస్తులు కోరడమైనదని జిల్లా సంక్షేమ అధికారి సి రామ మహేశ్వర్ రెడ్డి తెలిపారు మొత్తం 22 యూనిట్లు ఉన్నాయని వికలాంగుల వ్యక్తిగత రుణములు మంజూరు చేయబడినని ఆయన తెలిపారు 2022బి 23 సంవత్సరం స్వయం ఉపాధి క్రింద రుణములు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వయవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా కలెక్టర్ వనపర్తికి పంపాలని చివరి తేదీ 9/ 6 /2023 ఎంపీడీవో ద్వారా 15/ 6/ 2023/లోగా జిల్లా సంక్షేమ శాఖకి పంపాలని తెలిపారు. మిగతా వివరాలకు తెలంగాణ స్టేట్ బెనిఫిషరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం బియం యం ఎస్ఎస్ వెబ్సైట్ నిందు సంప్రదించాలని వారు కోరారు

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా తప్పిన ప్రమాదం

నవ తెలంగాణ- వీపనగండ్ల.

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో చోటు చేసుకుంది స్థానికుల కథనం ప్రకారం చిన్నంబావి మండలం వెలగొండ గ్రామానికి చెందిన వడ్ల ఆచారి కుటుంబ సభ్యులు బంధు మిత్రులతో పెబ్బేరు మండలంలోని పాత పల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తిరిగి ట్రాక్టర్లో వెలగొండకు వెళ్లే సందర్భంలో గోవర్ధనగిరి గ్రామ సమీపంలో టర్నింగ్ పాయింట్ దగ్గర ట్రాక్టర్ అదుపుతప్పి పంట పొలంలోకి వెళ్లి బోల్తా పడింది దీంతో పెద్ద ప్రమాదం తప్పింది స్వల్పంగా గాయపడిన వారిని ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది

గౌరదేవి పల్లిలో యువ సమ్మేళనం

నవ తెలంగాణ- రేవల్లి

రేవల్లి మండలంలోని గౌరదేవీపల్లి గ్రామంలో, బీఆర్ఎస్ పార్టీ యువ సమ్మేళనం నిర్వహించారు. స్టేట్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ " విజయ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేసి యువకులతో మాట్లాడి, వారి సమస్యలను మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వారి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రేవల్లి మండలం యుత్ అధ్యక్షుడు బంకల రవి పాల్గొన్నారు. గ్రామ సర్పంచి తిరుపతయ్య, రైతుసమితి అధ్యక్షుడు నారాయణ రెడ్డి ,సురేందర్ రెడ్డి, రామకృష్ణ, గ్రామా యువకులు పాల్గొన్నారు

ఘనంగా ఎమ్మెల్యే పెళ్లిరోజు

నవ తెలంగాణ కొత్తకోట

దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆల మంజుల వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కొత్తకోట మండల పరిషత్ అధ్యక్షురాలు గుంత మౌనిక మల్లేష్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుంద్రాతి వామన్ గౌడ్, కొత్తకోట మండలం పరిషత్ అధ్యక్షురాలు గుంత మౌనిక మల్లేష్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు అనంత జయంతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జె.యం. మిషేక్,మదునాపురం రైతు సంఘం అధ్యక్షులు హనుమాన్ రావు, మండల కోఆప్షన్ సభ్యులు అల్లాబాషా, పామపూర్ ఉమామహేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు లాలు, నాయకులు ఎల్ఐసి కృష్ణయ్య గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, రాములు యాదవ్, నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తకోట ఫైర్ స్టేషన్ కు నిధులు మంజూరు చేయండి

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే ఫైర్ స్టేషన్ కు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర హెూంశాఖ మాత్యులు మహెమూద్ అలీకి కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ వినతి పత్రం సమర్పించారు.వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్తున్న రాష్ట్ర హెూం శాఖ మాత్యులు మహెమూద్ అలీకి కొత్తకోటలో ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు..మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ వినతి పత్రం సమర్పిస్తూ కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శివారులో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 148లో 16 గంటలు కేటాయించడం జరిగిందని చెప్పారు.ఆ స్థలంలో ఫైర్ స్టేషన్ నిర్మించడానికి హెూం శాఖ నుండి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపిపి గుంత మౌనిక మల్లేష్,మాజీ మార్కెట్ చైర్మన్ సాక బాలనారాయణ,ఉమ్మడి జిల్లాల తెరాస అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మండల కో ఆప్షన్ సభ్యులు అల్లా బాషా, మున్సిపల్ కౌన్సిలర్ మహేశ్వరి రాములు యాదవ్,జిల్లా విద్యార్థి విభాగం నాయకులు శ్రీనుజీ,మాజి ఎంపిటిసి సత్యం యాదవ్,బిఆర్ఎస్ నాయకులు వినోద్ సాగర్,సాయులు యాదవ్,బి ఆర్ఎస్ మైనారిటీ నాయకులు చాంద్ పాషా,బాలేమియా,షకీల్,తెలంగాణ సారీ సెంటర్ రషీద్,గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవ తెలంగాణ- కొత్తకోట

గ్రామ పంచాయతీ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ను వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. సోమవారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో కొత్తకోట ఎంపీడీఓ సిబ్బందికి వర్కర్స్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్లకు జీవో 60 ప్రకారం కనీస వేతనం 22 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2011 ప్రకారం గ్రామపంచాయతీ జనాభా ప్రాతిపదికన కార్మికుల సంఖ్య పెంచాలి, జీవో 51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటు ఏర్పాటు చేసి ప్రతినెల క్రమంగా అమలు చేయాలని కోరారు. కార్మికునికి ఇన్సూరెన్స్ 5లక్షలు,ప్రమాద బీమా 10లక్షలు, దహన ఖర్చులకు 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారోబర్, బిల్ కలెక్టర్ కు స్పెషల్ స్టేటస్ కల్పించి గ్రామపంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని కోరారు. వయసు పైబడిందని సాకుతో తొలగిస్తే ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 3జతలు బట్టలు, చెప్పులు, సబ్బులు, నూనె ఇవ్వాలి అందుకు నగదు రూపంలో అలవెన్స్ కల్పించాలని సూచించారు. పీఎఫ్, ఇఎస్ ఐ ప్రమాద బీమా 5లక్షలు కల్పించి 8గంటలు పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆదివారం, పండగ సెలవులు, జాతీయ సెలవులు కూడా అమలు చేయాలని కోరారు. మాపై రాజకీయవత్తిళ్ళు లేకుండా చూడాలని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాజు,సంఘం మండల అధ్యక్షులు కర్రిం,మండల నాయకులు బొజ్జన్న,బాలయ్య,రాములు, వాసు, కృష్ణయ్య, శ్యామ్, బాలయ్య తిరుపతి ,శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలపై సమావేశం.,.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు గురించి ముందస్తు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జూన్ 2 నుండి 22 వరకు ప్రతిరోజు వివిధ శాఖల కు సంబంధించిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో సింధుజ ,ఎంఈఓ భాస్కర్ సింగ్ ,మండల పంచాయతీ అధికారి నర్సింగరావు ,వివిధ శాఖల అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు ,పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు గైరాజర్., మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి ముందస్తు సమావేశానికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం అయితే ప్రజాప్రతినిదులు హాజరు కాలేదు .ఇటి విషయం సంబంధించి మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు అందరికి సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

రేవల్లి : రేవల్లి మండల ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ ఉత్సవాలు. జూన్ 2 రోజున హైదరాబాదుతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మరియు మండలం లో కూడా అవతరణ ఉత్సవాలు నిర్వహించనున్నట్టు అధికారులు, తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం 11.00 గంటలకు మండల పరిషత్ కార్యాలయం దగ్గర మీటింగ్ ఉంటుందని పెర్కొన్నారు. అందరూ తప్పకుండా రావాల్సిందిగా కోరారు. మండల స్థాయి కోఆర్డినేషన్ సమావేశంలో సీఈవో, తహశీల్దార్, ఎంపీడీఓ ఏఓ, ఐబిఎఈ, ఏపీయం, ఐసిడి యస్ సూపర్వైజర్, పి యస్ యస్ జెపియస్, ఏఇవో ఆషావర్కర్స్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్ని శాఖల జిల్లా అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు ప్రతిరోజూ ఒక శాఖ తరపున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలలో భాగంగా జిల్లా అధికారులు వేదికను ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారన్నారు. వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలు టెంటు, షామియానా, కుర్చీలు, ఫ్లెక్సీలు, నీరు, భోజన సదుపాయాలు తదితర ఏర్పాట్ల వివరాలను తమకు ముందుగా సమర్పించాలని ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆయా శాఖల అధికారులు ప్రణాళికా బద్దంగా కార్యక్రమాలు అమలు చేయాలని మంత్రి సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మక్తల్ ఎమ్మెల్యే ఎ. చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రైతు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, జెడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : జూన్ 2 నుండి చేపట్టనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని డిఆర్డిఓ నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న మహిళ సమైక్య భవనంలో ఎంపీడీవో తోకలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో రాష్ట్రం సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని పల్లెనా ప్రజలకు వివరించే విధంగా 21రోజులపాటు అంగరంగ వైభవంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 21 రోజుల పాటు పండుగ వాతావరణంలో రోజు ఒక కార్యక్రమం చొప్పున జూన్ 22వ వరకు వివిధ శాఖల ద్వారా అమలు పరుస్తున్న వివిధ కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టుటకు షెడ్యూల్ ప్రకటించిందని అన్నారు. మహిళా సంఘ సభ్యులు గుమ్మాలకు తోరణాలు కట్టుకొని ఈ పది సంవత్సరాలలో ఆర్థికంగా బాగుపడిన సంఘాలు మహిళలు ప్రభుత్వ పథకాలు పొందిన మహిళా సంఘం సభ్యులు వారి పిల్లలు, అలాగే గ్రామాల్లో మంచినీరు సాగునీరు రైతుబంధు దళిత బంధు రైతు బీమా పొందిన మహిళా సంఘ సభ్యులు పథకాలను స్మరించుకోవాలనరు. మహిళల సంఘాలకు 10 లక్షల లోన్ వడ్డీ లేని రుణాలు మంజూరు మొదలైన పథకాలు మహిళ చైతన్యంలో గ్రామ చైతన్యంలో వృద్ధులు పిల్లలకు మహిళలకు ప్రజలకు చాలా ఉపయోగపడిందని వీటిని ఈ శతాబ్ది ఉత్సవాల్లో పండుగలా జరుపుకోవాలని అన్నారు. అంతకుముందు ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి తాసిల్దార్ సరస్వతి మండల అధికారులు దశాబ్ది ఉత్సవాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కర్ణశ్రీ మండల మహిళా సమాఖ్య కోశాధికారి మారు ఈసీ సభ్యులు సీసీలు శ్రీహరి ఏపిఎం పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణం లో నిర్వహించాలి

-వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు.మంగళవారం సచివాలయం నుండి ఉన్నతాధికారులతో కలిసి అదనపు కలెక్టర్లు, జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక సాధించిన అభివృద్ధి, చేసిన పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు.పల్లె ప్రగతి ద్వారా గ్రామానికి వచ్చిన నిధుల వివరాలను, వివిధ సంక్షేమ పథకాల ద్వారా గ్రామ ప్రజలకు జరిగిన లబ్ది గురించి తెలియజేయాలన్నరు. గ్రామాల్లో నిర్మించిన మౌలిక వసతుల వివరాలను ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శించాలని, గ్రామ పారిశుద్ధ్యం, పచ్చదనం తీరును వివరించాలన్నారు. జాతీయ స్థాయిలో సాధించిన అవార్డుల గురించి ప్రజలకు తెలియజేయాలని మంత్రి తెలిపారు. ఫోటోలతో పాటు బ్రోచర్లను తయారుచేసి గ్రామాలలో పంపిణీ చేయాలన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచులకు, ఉత్తమ మండలాల ఎంపీపిలకు సన్మాన కార్యక్రమం చేపట్టాలని ఆయన తెలిపారు. గ్రామ పారిశుద్ధ్య పనులు మెరుగైన సేవలు అందించిన కార్మికులను గుర్తించి, సన్మానించడంతోపాటు ప్రశంసా పత్రాలను అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ శతాబ్ది ఉత్సవాలకు గ్రామ మండల జిల్లా స్థాయిలలో సర్వం సిద్ధం చేయాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలతో సర్వం సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలలో నిర్వహించే కార్యక్రమాలను ప్రజలకు తెలిపే విధంగా ఏ రోజు, ఏ శాఖ తరుపున ఏ ప్రాంతంలో కార్యక్రమం నిర్వహిస్తున్న వివరాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమానికి అవసరమైన స్టేజ్ ఏర్పాటు చేయటం, ఎంతమంది కార్యక్రమానికి హాజరు అవుతారు, అవసరమైన మౌలిక సదుపాయాలు టెంటు, షామియానా, కుర్చీలు, నీరు, భోజన సదుపాయాలు , ఫ్లెక్సీలు, బ్యాక్ డ్రాప్, డెకరేషన్, తదితర అంశాలను ఆయా శాఖల అధికారులు బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నరసింహులు, డిపిఓ సురేష్ కుమార్, జిల్లా అధికారులు, ఉత్సవాల టీమ్ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్పీ కార్యాలయం ప్రారంభం

వనపర్తి రూరల్ : ప్రభుత్వం పోలీసు శాఖకు ప్రాధాన్యతనిస్తూ, అన్ని హంగులతో కూడిన నూతన భవనాలను ఏర్పాటు చేయటం, ఫ్రెండ్లీ పోలీసు విధానం అమలు చేయటం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎం.డి. మహమూద్ అలీ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ డిజిపి అంజనీ కుమార్, మల్టీ జోన్ ఐ జి పి షహనావాజ్ ఖాసిం, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోహెటి దామోదర్, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మహమ్మద్ అలీ మాట్లాడుతూ



వనపర్తి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్.పి) కార్యాలయాన్ని 29.29 ఎకరాలలో, .32 కోట్ల వ్యయంతో సువిశాల భవనాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్, త్రాగునీటి సమస్యలు పరిష్కారం అయ్యాయని, నల్గొండ జిల్లా లాంటి ప్రాంతాల్లో ఫ్లోరోసిస్ తో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వారని, ప్రస్తుత రాష్ట్రంలో అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించినట్లు ఆయన తెలిపారు పోలీసు శాఖలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6 వేల మంది సిబ్బంది ఉండగా, ప్రస్తుతం 9 వేల 600 మంది సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపారు 10 జిల్లాలుగా వున్న తెలంగాణ రాష్ట్రాన్ని సులభతరం చేస్తూ 33 జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా ప్రతి గ్రామం, పట్టణ స్థాయిలలో గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు ఆయన తెలిపారు. పోలీసు శాఖలో షీ టీమ్ లను ఏర్పాటు చేయటం, ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని అమలు చేయటం, అందరికీ సమ న్యాయం జరిగేలా చట్టాలను రూపొందించటం వంటి కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి భవిష్యత్తు ప్రణాళికలు, కార్యాచరణతో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, తద్వారా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం పలు రంగాలలో ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి ని కొనియాడారు. కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొహెటి దామోదర్ ,రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్, ఎస్.పి.రక్షిత కె.మూర్తి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నిరంకుశ పాలన అంతం చేస్తే కానీ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని అందుకోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ యాత్ర కొత్తపల్లి మండలం సంజీవపూర్ కు చేరుకుంది. ఈ పాదయాత్రకు టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక విలేకరులతోమల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సోనియమ్మ కోటి ఆశలతో తెలంగాణ ప్రజలు బాగుపడతారని వారికి నీరు ,నిధులు ,ఉద్యోగాలు, వస్తే తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన సోనియమ్ తెలంగాణ ఇస్తే ప్రస్తుతం తెలంగాణ కెసిఆర్ కుటుంబ పాలన అయిందని ఆయన అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఒక ఇల్లు కూడా పేద ప్రజలకు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్లే ఉన్నాయని రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ పాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, సోనియమ్మ రుణం తీసుకోవాలని ఆయన అన్నారు. తెలంగాణలో సీఎం నుంచి ఎమ్మెల్యే చివరకు చోటామోటా లీడర్ల వరకు పోలీస్ అండదండలతో నిరంకుశ పాలన చేస్తున్నారని ,ఈ నిరంకుశ పాలనను అంతమందించే రోజులు దగ్గర పడ్డాయని 2024 లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో లాగా విజయం సాధించేల అంతర్గత విభేదాలు వీడనాడిప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వర్ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి ,నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్ ,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి ,నాగర్ కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొణిదెల రాము ,నాగర్ కర్నూల్ నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్ ,కొల్లాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మౌలాలి , వీపనగండ్ల మండల కాంగ్రెస్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి ,పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,కొల్లాపూర్ తాలుక మైనారిటీ అధ్యక్షులు బాలపీరు , పెద్దకొత్తపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



వనపర్తి : సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అధ్యక్షతన చేపట్టారు. సిఐటియు వనపర్తి పట్టణ సీనియర్ నాయకులు డి. కురుమయ్య, సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. 1908లో బాలగంగాధర్ తిలక్ ను అరెస్టు చేసి బ్రిటిష్ వాళ్ళు ఆరు సంవత్సరాలు కఠిన కారకార శిక్ష విధించారని దీనికి వ్యతిరేకంగా కార్మికులు మొట్టమొదటిసారిగా రాజకీయ సమ్మె చేశారన్నారు. నాటికి దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు లేవన్నారు. 1920లో కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ కార్మిక వర్గ పోరాటాల సిద్ధాంతంతో ఏర్పడిన మొట్టమొదటి ఐక్య సంఘం ఏఐటీయూసీ 1920లో ఏర్పడిందన్నారు. ఆ ఆ కాలంలో స్వాతంత్రం ఉద్యమంలో కార్మిక వర్గం చురుకైన పాత్ర పోషించిందన్నారు. నాటినుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. సామ్రాజ్యవాద పెత్తనం ప్రత్యక్షంగా 1947లో పోయిన నేటికీ సామ్రా జ్యవాదం మనపై పెత్తనం సాగిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి జి.మదన్, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు ఎస్. రాములు, రాబర్ట్, మద్దిలేటి, గట్టయ్య బాలరాజు, సురేందర్ గోవిందు, నాగన్న, జె.రాములు,నిరంజన్ గౌడ్, సురేందర్, నరేష్ ,శివ ,మున్సిపల్ కార్మికులు, మార్కెట్ హమాలీలు, న్యూ గంజి బజార్ హమాలీలు, హనుమాన్ టెక్డి బజార్ హ మాలీలు, న్యూ గంజి తోపుడుబండ్ల కార్మికులు, హనుమాన్ టెక్డి తోపుడు బండ్ల కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్స్ యూనియన్ పాల్గొన్నారు.



కొత్తకోట : సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం మదరాపురం మండల కేంద్రంలో అమాలి కార్మిక సంఘం అధ్యక్షులు గోపాల్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో 9 ఏండ్లు గా సరళీకృత ఆర్థిక విధానాలను దూకుడు అమలు చేస్తుందని సంఘటిత అసంఘటిత రంగ ఉద్యోగులు కార్మికుల జాతీయ సమ్మెలు రాష్ట్ర వ్యాప్తంగాపోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయని అన్నారు. కార్మికుల హక్కులను కాల రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, నరేందర్, నారాయణ ,ముని కుమార్, అలివేల, జయమ్మ , సంధ్య, రజిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

8న మత్స్య ఉత్పత్తుల ఆహారం మేళా

వనపర్తి రూరల్ : తెలంగాణ ప్రభుత్వం, మత్స్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజలకు చేపల ద్వారా వివిధ రకాలైన ఆహార ఉత్పత్తులు వాటి నుంచి వచ్చే పోషక విలువలు వాటి యొక్క వివిధ రకాల రుచులని పరిచయం చేయుటకు వినూత్నకమైన కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందని మత్స్య శాఖ అధికారి రహమాన్ తెలిపారు. మూడు రోజులపాటు 10 స్టాళ్ళ యందు వివిధ రకముల రుచికరమైన చేపలు రొయ్యల వంటలు ఏర్పాటు చేయబడును అని ఆయన తెలిపారు అనుభవం ఆసక్తి కలవారు హెూటల్లు ,రెస్టారెంట్లు వారు తమ వంటల నైపుణ్యం ద్వారా వివిధ రకాలైనటువంటి వంటలు తయారుచేసి ప్రదర్శించుటకు మత్స్యశాఖ అవకాశం కల్పిస్తుందని ఆసక్తి కలిగిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు మత్స్య శాఖ కార్యాలయం నందు జూన్ 2 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. జూన్ 8 9 10 తేదీల్లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు తెలిపారు.

సాంకేతిక సమస్యతో నిలిచిన కాన్ఫరెన్స్

ఆత్మకూరు : ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం నందు మంగళవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ఉన్నట్లు ముందస్తు సమాచారం తో అమర చింత, ఆత్మకూరు మండలాల సర్పంచులు కార్యదర్శులు వీడియో కాన్ఫరెన్స్ హాల్ కు వచ్చారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ సాంకేతిక సమస్యతో సిబ్బంది ఇచ్చినప్పటికీ వీడియో కాన్ఫరెన్స్ నిలిచిపోయింది.ఎప్పటికీ రాకపోవడం తిరిగి వెళ్లిపోయారు. సంబదిత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని సర్పంచులు కార్యదర్శులు కోరారు.

వ్యాధిగ్రస్తుడికి సహాయం.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని పదో వార్డుకు చెందిన యాసిన్ భాష గత కొంతకాలాల నుండి అనారోగ్యానికి గురి అయ్యాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కే ప్రశాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో నిత్యవసర సరుకులను ఇప్పించాడు .సరుకులను ఆ పార్టీ నాయకులు మంగళవారం రోజు అంత చేశారు ఇట్టి కార్యక్రమంలో మైనార్టీ టౌన్ అధ్యక్షులు జబ్బర్ ,సీనియర్ నాయకులు బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల రఘు, మాజీ మైనార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిరంజన్ ,మండల కార్యదర్శి మొబైల్ కాజా, మైనార్టీ యూత్ అధ్యక్షులు అక్బర్ ,మండల కార్యదర్శి బుచ్చన్న ,హరీష్ గౌడ్, పిన్నంచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూమి వేలంపాట ఆపాలని వినతి

ఆత్మకూరు : భూమి వేలంపాటలను ఆపాలని మండల తాసిల్దార్ సింధుజ కు సిపిఐ ఎంఎల్, సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఆత్మకూరు పట్టణంలో మంగళవారం మోట్లంపల్లి గ్రామానికి చెందిన కావలి పెద్ద రాములు తండ్రి చిన్న బాలన్న ఆత్మకూరు డిసిసిబి బ్యాంకు నందు తొంబై వేల రూపాయలు గోర్ల లోను తీసుకున్నాడు. ఈ లోను చెల్లించలేదని జూన్ ఒకటిన భూమి వేలం పాట వేటకు వేలం ప్రకటన బ్యాంకు వారిచేయడం జరిగింది.ఈ విషయంపై భూమి వేలంపాటలను ఆపాలని మండల తహసీల్దార్ సింధుజ కు సిపిఐ ఎంఎల్, సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్ ,ప్రసాద్ ,జి వెంకటయ్య, నరసింహ శెట్టి ,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య

వీపనగండ్ల : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య బోధించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యార్థుల ను తమ కళాశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు కళాశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత నాణ్యమైన బోధన అందించడం జరుగుతుందని మంచి ఫలితాలు కళాశాలలో రావడం జరుగుతుందన్నారు గ్రామాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులు కళాశాలలో చేరాల న్నారు జూన్ 1 నుంచి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మీనారాయణ, ఆనంద్, విజయ్ కుమార్ ,మహిపాల్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ జాతికిచ్చిన హామీని అమలుపరచాలి

వనపర్తి : తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ జాతికిచ్చిన హామీని అమలుపరచాలని వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పరమేశ్వర చారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ మధ్యకాలంలో బీసీలకు కులవృత్తుల వారికి ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తామని, ఇప్పుడు నియోజక వర్గానికి 1200 నుంచి 1500 మంది వరకు మాత్రమే ఇవ్వాలనే ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల్లో ఉండే కొన్నివర్గాలకు కొంతమందికి మాత్రమే న్యాయం జరుగుతుందన్నారు. మిగతా కుటుంబాలకు న్యాయం జరగదు కాబట్టి నిరుపేదలైన కులవృత్తులు చేసుకునే వారందరికీ ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వాలని గతంలో 2016లో సీఎం విశ్వబ్రాహ్మణ జాతికి 250 కోట్లు ప్రకటించి నేటి వరకు అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఒక నియోజకవర్గానికి 1200 నుంచి 1500 మంది కాకుండా నిరుపేదలైన చేతివృత్తులు చేసుకునే వారికి ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా నివసించడానికి ఇల్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్లు ఇవ్వాలన్నారు. ప్రతి మండలంలో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవాచారి ,సత్యనారాయణ చారి, గంగాధర్ ఆచారి అశోక చారి, నవీన్ ఆచారి ,రమేష్ ఆచారి ,సుదర్శన చారి, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

• ఎంపీడీవో భాస్కర్



నవతెలంగాణ- తెలకపల్లి

జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో జె భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులకు దశాబ్ది ఉత్సవాల నిర్వహణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలు అందరి సమన్వయంతో రోజువారీగా నిర్వహించాలని సూచించిందని మండలంలోని అన్ని శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారి డి సందీప్ కుమార్‌రెడ్డి, మండల వైద్యాధికారి సంధ్యారెడ్డి, పశువైద్యాధికారి డాక్టర్ నాగరాజ్ యాదవ్, మిషన్ భగీరథ ఏఈ సందీప్ కుమార్ రెడ్డి, విద్యుత్ ఏఈ నాగరాజు, ఎంపీవో వెంకట్, ఏపీఎం నిరంజన్, ఏపీవో మల్లేష్ ఎమ్మార్సీ వేముల వెంకటేష్ మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛత అభివృద్ధికి బీఆర్ ఎస్ పెద్ద పీట

• మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్ రెడ్డి

నవతెలంగాణ- తెలకపల్లి

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామాల స్వచ్ఛత అభివృద్ధికి పెద్దపీట వేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమ్మారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ నూతన కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల యూత్ జనరల్ సెక్రటరీ భరత్ గ్రా మ క్లస్టర్ ఇంచార్జి రమేష్ గ్రామ అధ్యక్షుడు గుంటి ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ సుల్తాన్, ఉప సర్పంచ్ జానకి రామ్‌రెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి యశ్వంత్, సూరినేని తిరుపతిరావు, సురినేని విష్ణురావు, వార్డు సభ్యులు రా మకృష్ణ, గంగారం, బంగారయ్య, రామచంద్రారెడ్డి, కిన్నెర తిరుపతయ్య, గ్రా మ సోషల్ మీడియా ఇన్చార్జి భాస్కర్ బాల. శివ కుమార్, గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ- తెలకపల్లి

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన సమ్మె దీక్షలు మంగళవారం 44వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామజికంగా సేవలు అందిస్తున్నా మని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గోపాస్ లక్ష్మణ్, వీవోఏల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజి, అరుంధతి, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేలివ్వాలి

నవ తెలంగాణ- కందనూలు

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ. 18వేలు చెల్లించాలని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దాదాపు 20ఏళ్లుగా పనిచేస్తున్న ఆశావర్కర్లకు ఇప్పుడు పరీక్ష పెట్టాలని నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమని అటువంటి ఆలోచనలు విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పనికి తగ్గవేతనం ఇవ్వాలని పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కో- శాధికారి అశోక్, ఆశావర్కర్లువరలక్ష్మి, జయమ్మ,పార్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

పశుమిత్రల సమస్యలు పరిష్కరించాలి

కందనూలు: పశుమిత్రులతో వెట్టిచాకి చేయించుకుంటున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని పశుమిత్రుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చైతన్య డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశుమిత్రులకు ఐడెంటికార్డులు ఇవ్వాలని, గౌరవ వేతనం చెల్లించాలని, రూ. 10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, కో-శాధికారి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివలీల, గీత, కృష్ణవేణి, బాలమణి, లావణ్య, సంతోష పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో మంచినీటి ఎద్దడి

నవ తెలంగాణ- అచ్చంపేట

ఉప్పునుంతల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో, అంబేద్కర్ భవనం సమీపంలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. ఇంటింటికీ నల్లాలు బిగించారు. నీటిని సరఫరా చేయడంలో గ్రామపంచాయతీ సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. బుధవారం ఉదయం ఎస్సీ కాలనీలో ఖాళీ బిందెలతో మహిళలు, కాలనీ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. నీరులేకపోవడంతో ఎస్సీ కాలనీలో మహిళలు ప్రజలు అవస్థలు పడుతున్నారు. పండుగను దృష్టిలో పెట్టుకొని అధికారులు వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే... ఖాళీ బిందెలతో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని మహిళలు హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు లక్ష్మమ్మ, నిరంజనమ్మ, పద్మ, అశ్విని, భారతమ్మ, ఈశ్వరమ్మ, మణెమ్మ, బంగారమ్మ, నిరంజన్, బాల లక్ష్యయ్య, మల్లమ్మ, తదితరులు ఉన్నారు.

పెంచిన వేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ -కందనూలు

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్‌వైజర్ కార్మికులకు రాష్ట్ర ప్రభు త్వం పెంచిన కొత్త వేతనాలను తక్షణమే అమలు చేయాలని, జీవో నెంబర్ 60అమలు చేసి సిబ్బందిని పెంచాలని జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రి ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఫ్లేకార్డ్స్ పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల రామయ్య మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రభుత్వం ఆగస్టు నుంచి పెంచిన కొత్త వేతనాలు 9నెలలుగా అమలవుతున్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మాత్రం టెండర్ను పూర్తి చేయకుండా ఇద్దరు కాంట్రాక్టర్ల మధ్యకార్మికులు నలిగిపోతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టెండర్‌కు సంబంధం లేకుండా కనీసం కార్మికులకు పెరిగిన వేతనాలు అమలు చేసి సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ స్విప్పర్స్ అధ్యక్షుడు రాధా, బాలమణి, శాంతమ్మ సెక్యూరిటీ గార్డ్స్ జమీర్, వెంకటేష్, నిరంజన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలని వినతి

నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని గోకారం, ఎర్రవెల్లి రిజర్వాయర్‌లోలి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రాష్ట్ర మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్యయాదవ్ తదితర నాయకులు కలిశారు. భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందిం చేలా ప్రభుత్వం కృషి చేయాలని వారు మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసు కొ చ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సర్పంచ్ రామకృష్ణ, రాజ శేఖర్, రాజుయాదవ్, మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

శివ కుమార్‌కు యూట్యూబ్ ద్వారా అవార్డు

నవతెలంగాణ- కల్వకుర్తి

స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ యూట్యూబ్ ద్వారా రైతులకు సేవా కార్యక్రమాలు అందిస్తుండడంతో యూట్యూబ్ సంస్థ శివకుమార్‌కు అవార్డు అందించింది. యూట్యూబ్ ద్వారా రైతులకు ఉపయోగపడే అనేక వీడియోలు చేస్తూ వివిధ రాష్ట్రాలలో అవగాహను నిర్వహించడంతో అతడికి యూట్యూబ్ నిర్వాహకులు సిల్వర్ ప్లే అవార్డు అంద జేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. యూట్యూబ్ నిర్వాహ కుల ప్రోత్సాహంతో మరిన్ని రైతులకు ఉపయోగపడే వీడియోలు చేస్తామన్నారు.

ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలి

• మండల ప్రత్యేక అధికారి పత్యానాయక్..

వెల్దండ: రాష్ట్ర సాధన దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు మండల అధికారులు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రత్యానాయక్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండలస్థాయి అధికారుల సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను చేసిన పనులను ప్రజలకు తెలియజేసే విధంగా ప్రభుత్వం దశాబ్ది ఉత్స వాలను రూపొందించిందన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి అధికారి తమ పనిని విధిగా నిర్వహించి దశాబ్దిఉత్సవాల విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో ఈశ్వర్, ఏపీఎం రాముల్‌నాయక్, డబ్ల్యూఎస్ ఏఈ లలిత, అంగన్వాడీ, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



కల్వకుర్తి టౌన్‌లో..



తెలకపల్లిలో..



కందనూలులో..



వంగూరులో..



కొల్లాపూర్‌లో..



పెంట్లవెల్లిలో..

కల్వకుర్తి టౌన్: పట్టణంలో సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఐటీయూ ఆవిర్భావం నుంచి కార్మికులు, కర్షకుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేసి ఎంతోమందికి అండగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, హక్కుల సాధనకోసం కార్మికులు కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే విధానాలను ఆలంబిస్తుందన్నారు. మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు శ్రీను, కార్యదర్శి చంద్రయ్య, రమేష్, శేఖర్, బాలరాజు పాల్గొన్నారు.

వంగూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు కార్మికులు సమరశీల పోరా టాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివ రాములు పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీ యూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సీఐటీయూ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. సీఐటీయూ నిరంతరం ఉద్యోగ, కార్మిక రైతు, కూలీ తదితరరంగాల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించి కార్మిక ప్రజాహక్కులను కాపాడిందన్నారు. ఐక్య పోరాటాలకు కార్మికులను సిద్ధంచేసి హక్కులను సాధించిందన్నారు. ఈ అంగన్వాడీ టీచర్స్అండ్ హెల్పర్స్‌యూనియన్‌నాయకురాలు అరుణ మ్మ, ఉమారాణి, వెంకటమ్మ, శారదమ్మ, ఈశ్వరమ్మ, మండల సహాయ కార్యదర్శి రాఘవేందర్, మండల నాయకులు కృష్ణయ్య, బాలనారాయణ, వీవోఏల సంఘం మండల నాయకులు బాలస్వామి, దివ్య, రూపిణి, కార్మికులు బాలయ్య, చెన్నయ్య, అంగన్వాడీ టీచర్స్, వీవోఏలు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కందనూలు: ప్రజా పోరాటాల వారధి ఐక్య ఉద్యమాల రథసారథి సీఐటీయూ అని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సీఐటీయూ 53 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బస్టాండ్‌వద్ద సీఐటీయూ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1970లో ఏర్పడిన సీఐటీయూ నాటి నుంచి నేటి వరకు వివిధ కార్మిక పోరాటాల నిర్వహించడంతో పాటు కర్షక ఉద్యమాలకు బాసరగా నిలిచిందన్నారు. కార్మిక పోరాటాలు నిర్వహిస్తూ ఇతర సంఘాలతో కలిసి ఐక్యఉద్యమాలను నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఎదిగిందన్నారు కానీ నేటి పరిస్థితులలో కార్మిక సంఘాలను పెట్టనివ్వకుండా కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తున్నదని కార్మిక చట్టాలను మూడు లేబర్ కోడులుగా మార్చి కార్మికులను నోట్లో మట్టి కొడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు సహాయ కార్యదర్శి రామయ్య కో-శాధికారి అశోక్, వెంకటస్వామి, రాజు, చైతన్య, రామస్వామి పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మంగళవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని కార్మికులతో కలిసి జెండాను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. కార్మిక హక్కులకోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ వివిధ హక్కులను సాధించిన ఏకైక సంఘం సీఐటీయూ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హన్మంతు, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శివలీల, యూనియన్ జిల్లా కో-శాధికారి చిట్టెమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ప్రభాకర్, వీఆర్ఏల సంఘం నాయకులు ఆశన్న, శ్రీనివాసులు, ఈశ్వర్, లక్ష్మి, చెన్నమ్మ మమత, వెంకమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : సీఐటీయూతోనే కార్మిక హక్కులు సాధించాబాడుతాయని సీఐటీయూ సంఘం సీఐటీయూ సీనియర్ నాయకులు ఎం.విజయగౌడ్ అన్నారు. మంగళవారం సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సీఐటీయూ జెండాను విజయగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఐటీయూ కార్మికుల సంఘం 1970 మే 30న ఏర్పడిందని, నాటి నుంచినేటి వరకు పేదల తరఫున ఎన్నో పోరాటాలు నిర్వహించిందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు లేకుండా చేస్తున్నాయని వాటిని ఐక్యపోరాటాల ద్వారానే అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తుమ్మమహేష్, లక్ష్మయ్య, మల్లేశ్, గిరిజ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికులతో కలిసి సీఐటీయూ జెండాను డి ఈశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఐటీయూ ఏర్పడి 53 సంవత్సరాలైందని, కార్మిక హక్కులకోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వ హిస్తూ వివిధ హక్కులను సాధించిన ఏకైక సంఘం సీఐటీయూ అభివర్ణించారు. ఈ మతోన్మాద, కార్పొరేట్, ప్రైవేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలని ఆయన కార్మికులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హన్మంతు, రాజు, బురాన్, కార్యదర్శి వెంకటస్వామి, మండల అధ్యక్షురాలు లక్ష్మీ, సత్యనారాయణ, భాష, ఎల్లయ్య, ఏదన్నా, బిచ్చన్న పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా వందపడకల ఆస్పత్రి

• ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీర్ హరీశ్ రావు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



పట్టణంలో రూ. 20కోట్లతో నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని చూస్తే హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయిలో నిర్మించినట్లు ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి తన్నీర్‌హరీశ్ రావు అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలో రూ.20 కోట్ల నిధులతో సకల సౌకర్యాలతో నిర్మించిన వందపడకల ప్రభుత్వ ఆస్పత్రిని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ పి. రాములు, జెడ్పీచైర్‌పర్సన్ శాంతకుమారి, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిహరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ ఆస్పత్రిలో అదనం గా పదిపడకల సీఐటీయూ విభాగం, ఎమర్జెన్సీ విభాగం, డయాలసిస్ కేంద్రం సౌకర్యాలతో 140 పడకల ఆస్పత్రిగా మా రనుంద న్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14నియోజకవర్గాలలో గత పాలకుల పాలనలో చిన్నరోగం వచ్చినా హైదరాబాద్‌లో చూపించుకునే దుస్థితి ఉండేదన్నారు. ఈరోజు సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి నియోజకవర్గానికి వంద పడకల ఆస్పత్రి ఇవ్వడమే కాకుండా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయన్నారు. తెలంగాణ రాకపోతే సీఎం కేసీఆర్ కాకపోతే మరి మహబూబ్ నగర్ జిల్లాకు ఈరోజు 5 మెడికల్ కాలేజీలు వచ్చేవా అని ప్రశ్నించారు. గత పాలనలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి పెద్ద పెద్ద నాయకులు ఇక్కడ ఉండేవారు కానీ ఏ ఒక్క నాయకుడు ఇక్కడ ప్రజల ఆరోగ్యం గురించి కష్టాల గురించి పట్టించుకోలేదన్నారు. వైద్య కళాశాల వచ్చిందంటే వైద్య కళాశాలలో వైద్యంతో పాటు వైద్య, విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. హైదరాబాద్ వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే సూపర్ స్పె షాలిటీ వైద్యం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 500 బస్తీ దవాఖానాలు ప్రా రంభించామన్నారు. అదేవిధంగా మూడువేల పల్లెదవాఖానలు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

• తాసిల్దార్ బి. మల్లికార్జునరావు

నవ తెలంగాణ- కోడేరు



వచ్చే నెలలో జరిగే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని తాసిల్దార్ మల్లికార్జున రావు అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశానువారం జూన్ 2 నుంచి 22 వరకు మూడు వారాలపాటు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు చేపట్టాలని వీటికి మండల ప్రతివిభాగం అధికారులు ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులతో మంగళవారం తాసిల్దార్ కార్యాల యంలో రైతు మల్లికార్జునరావు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు మౌళిక వసతులు కల్పిస్తాం

కల్వకుర్తి: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగసానిపల్లి గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. గ్రామం లోని పలు వార్డులలో తిరిగి అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు గ్రామీణ ప్రాంతాలలో పర్యటిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక కార్యక్ర మాలను ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ నాయకులు పాల్గొన్నారు.

బీఎల్‌వో పెండింగ్ డబ్బులు చెల్లించాలి

కొల్లాపూర్ : బీఎల్‌వోల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీటీ ప్రభాకర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. 2020 సంవత్సరం నుంచి అంగన్వాడీలు ఇంటింటికీ తిరుగుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటర్ల లిస్టులో నమోదు చేస్తూ చనిపోయిన వారిని తొలగిస్తూ సర్వే చేయడం జరిగింది. సర్వేలు చేయబట్టి మూడు సంవత్సరాలవుతున్న నేటికీ చెల్లించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఆర్డీవో చొరవ తీసుకొని డబ్బులు వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు పద్మ, ఈశ్వరమ్మ రేవతి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాల పంపిణీ

నవ తెలంగాణ -అచ్చంపేట

పేదల కోసం నిర్మాణం చేసిన డబుల్‌బెడ్రూం ఇండ్లను మంగళవారం రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభించి లబ్దిదా రులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు రాష్ట్రానికి కరువు వలసలు తప్ప ఏమీ ఇవ్వలేదన్నారు. తెలం గాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, కల్యా ణలక్ష్మి, కేసీఆర్ కిట్‌వంటి సంక్షేమ పథకాలు ఇస్తున్నారన్నారు. న్యూట్రిషన్ కిట్లు ఇచ్చి ఆరో గ్యవంతులు చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్ ఇచ్చి, 102 ద్వారా ఇంటి వద్దకు చేర్చుతున్నరని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇళ్లను పారదర్శకంగా జిల్లా యంత్రాంగం లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇవ్వడం జరిగిందన్నారు. జూన్ నెలలో గృహలక్ష్మి పథకం ద్వారా సొంత స్థలం ఉన్న వారికీ ఇళ్లు కట్టుకునే విధంగా నిధులు లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ పి రాములు, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, రైతుసేవ సమితి జిల్లా కన్వీనర్ తోకల మనోహర్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను జయప్రదం చేద్దాం

నవతెలంగాణ- కొల్లాపూర్

కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణ తరగతులు జయప్రదం చేద్దామని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు అన్నారు. మంగళవారం మండలంలోని కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు.. జూన్ 5, 6, 7 తేదీల్లో కల్వకుర్తి పట్టణంలో మూడురోజులపాటు సామాజిక శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ప్రముఖ మేధావులు సామాజిక ఉద్యమ నేతలు తరగతులు బోధిస్తారన్నారు. కేంద్ర, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పోరాడతామని రాజ్యాంగ ముద్దు మనుస్మృతి వద్దని ఐదురోజులపాటు ఈ జిల్లాలో బైక్‌యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బత్తినిరాజు, శ్రీనివాసులు, స్వామి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీధర్ బాబు జన్మదినం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆఫీస్ బేరర్ వంగ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ స్టేట్ ఆఫీస్ బేరర్ వంగ భాస్కర్ గౌ డ్, గఫూర్, పూల గోపి, నరేష్ కృష్ణ, సురేష్, మాసూమ్, కిషోర్, రాజు పాల్గొన్నారు.

నీటిలో పడి బాలుడి మృతి

కోడేరు: మండల కేంద్రానికి చెందిన ప్రశాంత్, స్వాతిల కుమారుడు (5) ప్రమా దవశాత్తు చెరువు నీటిలో పడి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువరన్‌రెడ్డి వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, సర్పంచ్ వెంకటస్వామి, మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జగదీశ్వర్‌రావు, కురుమయ్య, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే బీరం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం దశలో దూసుకుపోతుందని, ప్రభు త్వ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కృషిచేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలా మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని మండల బీఆర్ ఎస్ అధ్యక్షుడు గణేష్ రావు, మండలరైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. మండలానికి చెందిన 484మంది ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొందుతూ సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా రూ. 19 లక్షల 59వేలు మంజూరు చేయించి ఆదుకున్నామని, మండల కాంప్లెక్స్ మంజూరు, కొల్లాపూర్ ప్రాంతానికి మామిడి మార్కెట్, జాతీయ రహదారి, వంతెన సాధిం చుకున్నామన్నారు. అంతేకాక గతంలో నిర్లక్ష్యం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కటిగా మంజూరు చేసుకొని పనులను ప్రారంభించుకుంటున్నామని ఇంకా చేయాల్సినా పనులు చాలా ఉన్నాయని బంగారు తెలంగాణ చేసే సత్తా ఉన్న నా యకుడు సీఎం కేసీఆర్ అని అందుకోసమే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిం చుకుంటే తెలంగాణ ప్రజలందరూ ఆర్థి కంగా ఎదుగుతారని ఆయన అన్నారు. అంతకుముందు గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ తన ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నా యక్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్యయాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గణేష్ రావు, మండలరైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పి నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు కట్టరా జేందర్‌గౌడ్, మాజీమార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, హర్ష అన్న యువసేన అధ్యక్షుడు తాలూకా అధ్యక్షుడు రవినాయక్, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి, రామచంద్రయ్య, సర్పంచులు శ్రీని వాస్‌రెడ్డి, భాగ్యమ్మ కురుమయ్య, రామ్ లాల్‌నాయక్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ సర్పం చ్ జక్కుల నరసింహ, కర్ణాకర్ రెడ్డి, తగిలి బాలస్వామి పాల్గొన్నారు.



అర్హులందరికీ గొర్రెల పంపిణీ : మంత్రి



ధరూర్ : అర్హులందరికీ గొర్రెల పంపిణీ చేస్తామని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక , మత్స్యకారశాఖ, సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం గద్వాల నియోజకవర్గ కురువ సోదరులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక , మత్స్యకారశాఖ, సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రిని హైదరాబాద్‌లో మంత్రి క్యాంపు ఆఫీసులో కలిసి వినతి పత్రం అందజేశారు. కురుమ కులస్తులు మంత్రికి గొంగడి కప్పి వినతి పత్రం అందజేశారు. గద్వాల ప్రాంతంలోని కురువ,గొల్ల కులస్తులందరికీ గొర్రెలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశా ఎట్టిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందజే స్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కురువ కులస్తులకు గొర్రెల పంపిణీ చేయడం మొదటి విడతలో కొంతమందికి మాదాసి కురువ సర్టిఫికెట్ కోసం గొర్రెలను తిరస్కరించారని, వారికి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి సహకారంతో గొర్రెలు పంపిణీ చేసేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరూ డీడీలు కట్టాలన్నారు. త్వరలోనే సీ గ్రేడ్ లో ఉన్న ప్రతి ఒక్కరూ డీడీలను కట్టుకోండి గొర్రెలను నేనే గద్వాలకు వచ్చి అందిస్తానని పేర్కొన్నారు. ఈ గొర్రెలను తీసుకున్నవారు వాటిని అమ్ముకోరాదని, వాటితో మీ జీవన శైలీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనుకోకుండా ఏదైనా గొర్రెలు మరణిస్తే వాటికి ఇన్సూరెన్స్, కల్పించి ఇతర గొర్రెలను అందిస్తామని అన్నారు. మీ అందరికీ గొర్రెలు అందించాలని మీ ఎమ్మెల్యే, సీఎం కేసీఆర్‌ని కలిసి ఒప్పించడం జరిగిందని, లబ్ధి పొందిన వారు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేకి అండగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, రాజారెడ్డి, కె.టి దొడ్డి మండల అధ్యక్షుడు ఉరుకుందు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, మల్దకల్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచులు వాసు, గోపాల్, రాజు, సింగల్ విండో డైరెక్టర్ సురేష్, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ గౌడ్, నరసింహారెడ్డి, రామాంజనేయులు, వీరన్న సత్యనారాయణ, మన్నె స్వామి, ఈశ్వర్, జిందాప్ప, విష్ణు సవా రెడ్డి, కర్ణ, కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధిలో ఎమ్మెల్యే విఫలం

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్



ధన్వాడ : మండలాభివృద్ధిలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని బీఎస్పీ నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గున్ముక్ల గ్రామంలో జరిగిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ధన్వాడ పెద్ద చెరువుకు నీళ్ల తెచ్చి ప్రజల కాళ్ల కడుగుతానంటూ ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి మండల ప్రజల ఓట్లు అడిగే హక్కు ఉన్నదా? అని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిన ఎమ్మెల్యేకు మండలప్రజలు తగిన గుణపాఠం చెబుతారని జోష్యం చెప్పారు. అనంతరం గున్ముక్ల గ్రామ, బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షుడిగా అడివప్ప, ఉపాధ్యక్షుడిగా అంజన్‌కుమార్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా గుండురాము, కార్యదర్శిగా నర్సిములు, కోశాధికారిగా మాసకోళ్ల హన్మంతు, మరో పది మంది సభ్యుల తో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, మండల అధ్యక్షుడు రవి యాదవ్, మైనారిటీ కన్వీనర్ సయ్యద్ మహమూద్,బీఎస్పీ నాయకులు అశోక్, వెంకటయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి



మరికల్ : లేబర్ కార్డు కల్గిన కార్మికులు 50రకల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి పీ. రామాంజనేయులు, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ అబ్దుల్ నయూం, నారాయణపేట ఏఎల్ వో రాజ్ కుమార్, సర్పంచ్ దేవమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని ఎలిగండ్లలో సీఎస్‌సీ హెల్త్ కేర్ వెల్ నెస్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరు పేద, మధ్య తరగతి కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిన్నబాలు, ఎం. రాములు, కే నరసింహులు, హుస్సేన్, వార్డు సభ్యుడు రామలింగప్ప,మాజీ ఎంపీటీసీ హనుమంతు, వెంకట లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ దమనకాండను ఖండించాలి



ధరూర్ : మల్ల యోధులపై బీజేపీ ప్రభుత్వదమనకాండను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మదా అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ జిల్లా కార్యదర్శి ఏ నర్మదా మాట్లాడారు. మల్ల యోధులకు న్యాయం జరిగేంత వరకు ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని , బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన లక్ష్మి సరళ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గంప జాతర

ఊట్కూర్ :మండలంలోని మల్లేపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా గంప జాతర నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఏరువాకకు ముందు గ్రామ స్తులు గ్రామంలో వెలసిన మైసమ్మ,మారెమ్మకు గంప జాతర నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా భక్తులు తమతమ మొక్కుబడులు చెల్లించు కున్నారు. పంటలు పండాలని,ప్రజలంతా సంతోషంగా ఉండాలని దేవత లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, ఉప సర్పంచ్ బాలస్వామి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నర్వ : అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రి చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మంగళవారం మృతి చెందిన లక్ష్మయ్య కుటుంబ సభ్యులను నర్వ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మి కాంత్‌రెడ్డి పరా మర్శించారు. అనంతరం లక్ష్మయ్య కుమారుడు నరసింహకు పది వేల ఆర్థిక సాయం అందజేశారు. సమాచారం తెలుసుకున్న చైర్మన్ ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులును పరామర్శించి సంతాపం ప్రకటించారు.

ఎస్సీ , ఎస్టీలకు న్యాయం జరిగేలా కృషి : కలెక్టర్ వల్లూరు క్రాంతి

ధరూర్ : ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాల్‌లో ఎస్పీ సృజనతో కలిసి ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్ రిజిస్టర్డ్ అయిన కేసులకు సంబంధించి పారితోషికం బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 4460 మంది విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. స్కాలర్ షిప్ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్పీ సృజన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా తమశాఖ కృషి చేస్తుందన్నారు. గట్టు, కేటీ దొడ్డి మండలాలలో బాల కార్మిక నిర్మూలన కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపేలా అవగాహన తీసుకువచ్చేందుకు టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సమావేశాలు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వారికున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో డీఎస్పీ రంగస్వామి , ఎస్సీ సంక్షేమ అధికారి శ్వేతా ప్రియదర్శిని, ఎస్సీ కార్పోరేషన్ ఈ డీ రమేష్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, ఉద్యాన వన శాఖ అధికారి అక్బర్, డీటీడీఓ శ్రీనివాస్ , పబ్లిక్ ప్రొసిక్యూటర్ రాంబక్ష్ , అసిస్టెంట్ పబ్లిక్ ప్రొసిక్యూటర్ విశ్వరేఖ, వరలక్ష్మి, మానిటరింగ్ కమిటీ సభ్యులు మనిరాజ్, బుడకల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు పోరాడుదాం : సీఐటీయూ

అలంపూర్ : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అలంపూర్ మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి బీ.నరసింహ పాల్గొని మాట్లాడుతూ సీఐటీయూ సంఘం కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో సమర శీల పోరాటాలు చేసి వారి హక్కుల కోసం పోరాడిందని అన్నారు. యూనియన్ 44 కార్మిక చట్టాలను సాధిస్తే అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం చట్టాలను 4 కోడ్లుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో కార్మికులు తమ హక్కుల కోసం బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జి.రాజు, మండల అధ్యక్షుడు కె. వెంకటస్వామి, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ఏమెలమ్మ, అంగన్వాడీ వర్కర్లు నర్మద, సుమలత, రుక్మిణీ, భారతి, రూప, మున్సిపల్ కార్మికులు లక్ష్మన్న, లక్ష్మీదేవి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.





గట్టు : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్)కార్మిక సంఘం 1970లో ఏర్పడినప్పటి నుంచి దేశంలోని కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ఐక్య పోరాటం అనే నినాదంతో ఇప్పటివరకు దేశంలోని కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకు నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో రాజి లేని పోరాటాలు చేసి సాధించి పెట్టిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ పేర్కొన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటాలు నిర్వహించాలని అన్నారు. దేశంలో యువతకు ఉపాధి లే కుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కాకుండా చేస్తుందని దేశ సంపదను భూములు, ప్రకృతి, ఖనిజ సంపద, బొగ్గు గనులను దోపిడీదారులకు కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజల సంపద అని, పరిరక్షణ కు కార్మిక వర్గం, రైతులు, ప్రజలు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వామి జయన్న శాంతన్న వెంకటేశు ఎర్ర నరసింహులు బుచ్చన్న వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పు జరిగేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

నారాయణపేట టౌన్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పు జరిగేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా పరిధిలోని జాజాపూర్, బొమ్మన పాడు పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. మన ఊరు, మనబడి కింద జరిగే పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కోటకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను పర్యటించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సబ్ సెంటర్లలో వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని,ఈ నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు రిజిస్టర్లో నమోదు చేసి రిపోర్టులు పంపా లన్నారు.నార్మల్ డెలివరీ చేయాలన్నారు. గర్భిణుల ఇండ్లకు వెళ్లి బీపీ, షుగర్ చెక్ చేయాలని ఆదేశించారు. ప్రతి బుధవారం సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాన్పులు అయ్యాక బాలింతలకు టీకాలు తదితర పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డాక్టర్ శైలజ, డాక్టర్ బాలాజీ, సూపర్వైజర్లు, యం.యల్.హెచ్.పీ.సిబ్బంది, కోటకొండ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికల పరిశీలన

ఊట్కూర్ : మండలంలోని రైతు వేదిక భవనాలను మంగళవారం డీపీఓ మురళి , ఎంపీడీవో కాళప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం భాగంగా దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా వచ్చే నెల 3న తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని రైతు వేదికలను పరిశీలించామన్నారు. కార్యక్రమంలోపజాప్రతినిధులు పంచాయత్ కార్యదర్శులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

- మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్

అలంపూర్ : మౌలిక వసతుల కల్పనకు కృషి చేద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ అన్నారు. మంగళవారం అలంపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన కమిషనర్ నిత్యానంద్ సమక్షంలో మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని వార్డులలో అవసరమయ్యే సీసీ రోడ్లు తదితర పనుల నిమిత్తం నిధుల మంజూరుకు తీర్మానించారు. హరిత హారంలో భాగంగా ఇంటింటికీ పంపిణీ చేసేందుకు పండ్ల, పూల మొక్కలు తెప్పించాలన్నారు. 2009 వరద బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ కి 43 ఎకరాల్లోని స్థలంలో ముళ్లకంప తొలగించి సిద్ధం చేయాలని తీర్మాని ంచా రు. గత నెలలో మున్సిపల్ కార్యాలయం పనుల ఖర్చులకు బిల్లులు చెల్లించాలని, పట్టణంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రయిన్లు, వీధి దీపా లు తదితర పనులను ఉన్న బడ్జెట్ మేరకు చేసుకోవాలని తీర్మానించారు. పట్టణంలో జూన్ 2 నుంచి జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవ వేడుకలను జయప్రదం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ మేఘనాథ్, కౌన్సిలర్లు సుదర్శన్ గౌడ్, పుష్పలత, జయలక్ష్మి, ఇంతియాజ్, లక్ష్మీదేవమ్మ, సుస్మా, సబీనాబీ, సరోజమ్మ, కోఆప్షన్ సభ్యులు అల్లబకస్, బతుకయ్య, ఖలీదాబేగమ్, నాగలచ్చమ్మ, మున్సిపల్ సిబ్బంది రామాంజనేయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్య : కలెక్టర్

ధరూర్ : పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించినందుకు ఎన్ బీ ఏ గుర్తింపు రావడం హర్షనీయమని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు . మంగళవారం కలెక్టర్ చాంబర్లో గద్వాల సమీపంలోని గోనుపాడు వద్దగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టీ రామ్మోహన్, ఏవో సిద్ధి లింగయ్య తమ పాఠశాలకు ఎన్ బీ ఏ గుర్తింపు రావడం పట్ల కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాలలో మార్చి 31, ఏప్రిల్ 1,2 2023 అల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ న్యూ ఢిల్లీ వారు మూడు రోజుల పాటు తనిఖీ చేసి , 5 సంవత్సరాల నుంచి విద్యా బోధన , అన్ని వసతులు లలో పేరు పొందిందని, ఎన్.బీ.ఎ గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు.గతఐదు సంవత్సరాలలో నాణ్యమైన విద్యాబోధన కొనసాగుతున్నందున దానిని పరిగణలలో తీసుకున్నారన్నారు. ఈ సంవత్సరం నుంచి చదివిన విద్యార్థులకు ఉద్యోగ , ఉపాధిఅవకాశాలు మెండుగా ఉంటా యన్నారు. క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో అధిక ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. కళాశాలకు అధిక నిధులు మంజూరు అవుతాయని అన్నారు.



కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలి

- గ్రామపంచాయతీ వర్కర్స్ ఐ ఎఫ్ టీ యూ అనుబంధం జిల్లా కో కన్వీనర్ జమ్మిచేడు కార్తీక్

ధరూర్ : పీఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం రూ.19వేలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ ఐ ఎఫ్ టీ యూ అనుబంధం జిల్లా కో కన్వీనర్ జమ్మిచేడు కార్తీక్, జిల్లా అధ్యక్షుడు బీచుపల్లి డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామపంచాయతీ వర్కర్స్ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా గద్వాల ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు పెంచకుండా దశాబ్ది ఉత్సవాల్లో పారిశుద్ధ్య కార్మికులను సఫాయన్నా.. నీకు సలాం అన్నా అని గౌరవించాలని, ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానించాలని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారని, గౌరవించి, సన్మానం చేస్తే కడుపు నిండుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులను గౌరవించి, సన్మానించాల్సిందే కానీ ప్రభుత్వానికి వారి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా పి ఆర్ సి నివేదిక ప్రకారం బేసిక్ వేతనం 19వేల రూపాయలు చెల్లించి, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 8 గంటల పని దినం అమలు చేయాలని, ఆదివారం, పండుగ సెలవులు జాతీయ, అంతర్జాతీయ సెలవు దినాలను అమలు చేయాలని, అక్రమ తొలగింపులు నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , మండల అధ్యక్షుడు రాఘవేంద్ర శ్రీను వీరాంజనేయులు ప్రభుదాసు హనుమంతు బీసన్న తదితరులు పాల్గొన్నారు.



కిరాణా జనరల్ కాన్ఫెషనరీ మర్చంట్ అసోసియేషన్ ఎన్నిక

మక్తల్ : మక్తల్ పట్టణం గుర్లపల్లి రోడ్లోని కిరణా జనరల్ కన్ఫెక్షన్ అసోసియేషన్ బిల్డింగ్‌లో మంగళవారం కిరాణా జనరల్ కాన్ఫెషనరీ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీ. వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మనసాని నాగరాజ్, కోశాధికారిగా మేడి శెట్టి పవన్ కుమార్, అదనపు కార్యదర్శులుగా అబ్దుల్ రవూఫ్,ఏ రంగనాథ్, సహాయ కోశాధికారిగా కలవల కిషోర్, వెంకటేష్, పూరి రమేష్‌లను ఎన్నుకున్నారు. అనంతరం పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు వీ.రవికుమార్ , గౌరవ అధ్యక్షులు సీ. నూర్‌పాషా, రఘు ప్రసన్న బట్ సలహాదారులు అలంపల్లి విజయ్‌కుమార్, మనసాని సురేష్ , ఎస్. ప్రభాత్‌లతో పాటు ఆల్ మర్చంట్, డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్, వస్త్ర వ్యాపార అసోసియేషన్ ఫర్టిలైజర్, బాల్చేడ్ మల్లికార్జున్, కిరాణా జనరల్ కన్ఫెషనరీ సంఘ సభ్యులు ఆర్కే నసురుద్దీన్, వీ నరేష్, అశోక్ , బసంత్ రెడ్డి , రాకేష్, నాగేష్, లక్ష్మణ్, బసయ్య, ప్రభాకర్, రాములు గౌడ్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ధన్వాడ : దేశం,రాష్ట్ర ప్రజల సమస్యలు, సింగరేణి తదితర కార్మికులపై రాజ్యాంగ లౌకిక వ్యవస్థల పరిరక్షణకు సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను సీపీఐ నారాయణపేట జిల్లా కమిటీ వెంకటేష్ ఆధ్వర్యంలోమంగళవారం ఆవిష్కరించారు. ప్రజా గర్జన సభకు కార్మికులు, ప్రజలు అధిక సంఖలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

- ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్



ధరూరు : వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపితే చర్యలు తప్పవని గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్ హెచ్చరించారు. మంగళవారం ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బందితో కలిసి గద్వాల పట్టణ కేంద్రంలోని తేరిమైదానం పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు వేగంతో నడిపే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గద్వాల డీఎస్పీ ఎన్. సీహెచ్. రంగ స్వామి ఆదేశాల మేరకు.. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు తోలే వాహన చోదకులపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తా మన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు, వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని తెలి పారు. వాహనాల నెంబర్ లేకుంటే వాహనాలు సీజ్ చేస్తా మన్నారు. ప్రతి ఒక్కరూ తమ వాహనం ధ్రువపత్రాలు ఆర్ సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టి ఫికెట్ కలిగి ఉండాలని సూచించారు.చలానాలు ఉంటే వెంటనే ఆన్లైన్లో ద్వారా చెల్లించి పోలీసులకు సహకరించాలని కోరారు.

అతిపురాతన బావుల పరిశీలన



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణారోడ్డు సమీపంలో ఉన్న రాజులకాలం నాటి అతిపురాతన మూలబావి, దోరబావిలను మంగళవారం మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ రెండు బావి చుట్టూ పక్కల ఉన్న పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో గద్వాల పట్టణంలోని చారిత్రక ప్రదేశాలను సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. బావిచుట్టూ వివిధ రకాల పూల మొక్కలను రంగు రంగులతో ముస్తాబు చేయాలని మున్సిపల్ అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి గౌడ్, నరహరి , శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, బీఆర్ఎస్ నాయకులు భగీరథ, వంశీ, బొట్టసుధాకర్, మున్సిపల్ అధికారులు , డీఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఏఎస్సై

నారాయణపేట టౌన్ : ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు సూచించారు. మంగళవారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి, డ్రగ్స్, మద్యం, ధూమపానం వాడటంవల్ల మానసిక, శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కూడా కోల్పోయే పరిస్థితి దాపురిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క రూ మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించా లన్నారు. సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు నుంచి మోసపోతే వెంటనే 1930,100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కథలప్ప, కానిస్టేబుల్ వెంకట్రా ములు, హోమ్ గార్డ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

